# ఆ చిరునవ్వు నా స్వంతం



పి. చంద్రశేఖర అజాద్

నవలిక

# ఆ చిరునవ్వు నా స్వంతం

## పి. చంద్రశేఖర అజాద్

**ఆ చిరునవ్వు నా స్వంతం**

చిత్ర మాస పత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడింది


రచన:

**పి. చంద్రశేఖర అజాద్**



© అన్ని హక్కులు రచయితవి



వెల: రూ. 70/-

ప్రచురణ:

**జానకి - అజాద్ ప్రచురణలు**

కవర్ డిజైన్:

**సుబ్బరాజు జంపన**

డిటిపి:

**శిరీష జంపన**

e-NOVEL



**చిరునామా:**
ఫ్లాట్ నెం: 909, సఫైర్ బ్లాక్,
మైహోమ్ జ్యూవెల్,
మదీనాగూడ,
మియాపూర్,
హైదరాబాద్ - 500 049.
ఫోన్: 09246573575
**e-mail: chazadp@rediffmail.com**
**chazadp@gmail.com**

# సహజత్వం తొణికిసలాడిన చిరునవ్వు

ఈ నవల కథాంశం– ధనవంతుడైన రాహుల్ బ్రహ్మాచారి యువకుడు. అతనికో మధ్యతరగతి వర్మ అనే స్నేహితుడు, వర్మని అపురూపంగా చూసుకునే భార్య వసంత. తనలాగా వ్యాపారంలోకి వచ్చి తోడుగా ఉంటూ గొప్పవాడివవ్వాలని వర్మని కోరుకుంటాడు రాహుల్.

ధనవంతుడైన రాహుల్ పాత్ర పెళ్ళికన్నా, సంపద– ఆడంబరం– విస్తరిస్తున్న భోగాల పట్ల మమకారం కలది. విచ్చలవిడితనం– ధన అహంభావం విలాసవంతమైన నడవడిక కలది. అయితే తనకి ఏం కావాలో– కోల్పోతున్నాడో ఇతమిద్దంగా నిర్ణయించుకోలేడు– పెళ్ళి చేసుకోవటంలో రాహుల్, వర్మల మధ్య ఉండే గమ్మత్తైన అభిప్రాయం ఈ రచనకి మూలం. స్నేహితుడైన వర్మ పాత్ర మనం మన కుటుంబం అనే సున్నితమైన భావ కుటీరంలో మమేకమై జీవితాన్ని ఆస్వాదించే తత్వం. భార్య వసంత పాత్ర మన ఆలోచన సున్నితంగా ఉంటే జీవితం కూడా సున్నితంగా, సాఫీగా సాగిపోతుంది అని చెప్తుంది. వ్యక్తిత్వం, కచ్చితమైన అభిప్రాయం నిలకడైన మనస్తత్వం సంసారం పట్ల అవ్యాజమైన ప్రేమ, అనుభూతి కలది. తన మాట నెగ్గాలనే పంతం పట్ల కాకుండా, వాస్తవికతల దృష్టితో భవిష్యత్‌లో ఏది కావాలో ఏది పదిలమో అంచనావేయగల దిట్ట. వర్మని నొప్పించకుండా తన సంసారాన్ని తీర్చిదిద్దుకునే– సమర్థురాలు.

వర్మ వసంతలది– జీవితాన్ని ఇష్టపడాలి అలా ఇష్టపడితేనే అది మధుర జీవితం. జీవితాన్ని ప్రేమించాలి. అప్పుడే అది అవ్యాజమైన అనురాగాన్ని రుచి చూపిస్తుంది అనే తత్వం.

ఇలా ప్రధానంగా ఈ ముగ్గురి మనస్థత్వాలకు అద్దం పడుతుంది ఈ నవల. కథాగమనంలో మానసిక సంఘర్షణలలో తెచ్చి పెట్టుకున్న గాంభీర్యం, ఉద్వేగంతో ఒకరి మనసు భారాల లోతుల్ని ఒకరినొకరు చూడాలని ప్రయత్నిస్తూ ఉంటారు. నిర్మాణాత్మకమైన కథనం, సన్నివేశాన్ని నడుపుతున్న మాటలు, కథనంలో వైచిత్రి, కథా గమనంలో వైయక్తి, పాత్రల చిత్రీకరణలో వైచక్షణ్యము– కన్పిస్తాయి.

పాత్రలు– జీవిత ప్రయాణంలో వారి వారి కుటుంబానికి కావలసిన సదుపాయాలు, హంగులు, ఆడంబరాలతో పాటు– ఒక్కొక్క ఇటుక పేర్చుకునే జీవన మమతలు కనిపిస్తాయి. జీవితం పట్ల అవగాహనే కాకుండా మాటల్లో స్థిరత్వం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. రచనలో– కక్షలు, కార్పణ్యాలతో తవ్వి తీస్తున్నట్టు ఉండదు. సాత్వికంగా

ప్రశాంతంగా ఒక నిర్దిష్టమైన పథం వైపు సరళమైన ఆలోచనలతో సాగిపోటానికి కావలసిన వనరులను సమకూర్చుకుంటున్నట్టుగా ఉంటుంది. ఒక దూరప్రాంతం చేరటానికి ప్రణాళికా బద్ధంగా ముందస్తు ఏసి టూ టైర్ టిక్కెట్ బుక్ చేసుకుని ప్రయాణిస్తున్నట్టు ఉంటుంది. ఎప్పుడైనా ఏదైనా క్రాసింగ్ ట్రైన్- అప్పుడు కొంతసేపు ఆపి కదిలినట్లుగా ఈ కథలో నాయక నాయికుల జీవితం కదిలినట్లుగా ఉంటుంది. చివరకి తమ గమ్యం సునాయసంగా చేరటానికి ఎటువంటి ఆపసోపాలు, అపోహలు లేకుండా సునాయాస క్రమం కనిపిస్తుంది. ఇలా వుంటే జీవితం ఎంత బాగుంటుంది. ఇలా ఆలోచిస్తే బతుకు గమనంలో ఇంత వేదన ఉండదు కదా. మనం కూడా ఇలా బతకచ్చు. ఒడిదుడుకుల జీవితాన్ని సరిదిద్దుకోవచ్చు అని చదువరులకు అనిపిస్తుంది.

ముఖ్యంగా ఈ కథలో చదివించే మత్తు ఉండదు. ఆస్వాదన ఉంటుంది. ఎందుకంటే మత్తు వీడిపోతే దాని నుండి దూరమైపోయినట్లే. ఆస్వాదన జ్ఞాపకాల తలపులని నిరంతరం తడుతూనే ఉంటుంది.

కథని అల్లిన విధానం తనదైన రచనా నిర్మాణం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పాత్రల ఆలోచన మాటల్లో సూటిగా చెప్తాయి. ఒక్కో సన్నివేశంలో పాత్ర మనతో సాన్నిహిత్యాన్ని పెంచుకుని తమ వైపు ఆలోచింపచేసేలా చేసి- చేయుచ్చుకుని మరీ ప్రయాణించేలా చేస్తుంది. అందుకే కథలో పాత్ర అనే అద్దంలో పఠిత బింబం కనిపిస్తుంది. దానిలో ఉండే ఆత్మ అది ప్రేమించే విధానం వెంటాడుతూ ఉంటుంది. భేషజాల కన్నా భావ ప్రకటనకి నిర్దిష్టమైన అభిప్రాయాలకి ప్రాధాన్యత చెబుతున్నట్టుగా ఉంటుంది. సంసారంలో భావుకతకి ఎంత ప్రాధాన్యత ఉందో ఈ నవల చెప్తుంది.

కథని నిర్దిష్టంగా ఈ పద్ధతిలోనే నడపాలనే కృత నిశ్చయంతో రచయిత ఉండటం వలన ఇంకా పొడిగించటం కోసం పక్కదార్లు పట్టి కళ్లను చికిలించి మార్గాలను అన్వేషిస్తున్నట్టుగా ఉండదు. అందుకే ఈ కథ కూర్చోపెట్టి చెప్తున్నట్టుగా ఉండదు. కుర్చీలో విలాసవంతంగా కూర్చుని తెరమీద చూస్తున్న చలన చిత్ర సన్నివేశంలా ఉండదు. మనసు పొరల్లో అంతవరకు జరిగిన ఓ యధార్థ సంఘటనకి సన్నివేశాలను గుది గుచ్చి గుండె గదుల్లోకి వాటి తరంగాలని పంపుతున్నట్టుగా ఉంటుంది. అందుకే ఆ చిరునవ్వు నా స్వంతం... సంసార పక్షమైన రచన. చదవతగ్గది.

**- యజ్ఞప్రసాద్**

**(ఎగ్జిక్యూటివ్ ఎడిటర్: 'చిత్ర' మాసపత్రిక)**

**“నేను రాహుల్‌ని వర్మా”**

**“ఎక్కడ్నుంచి మాట్లాడుతున్నావ్!”**

**“న్యూజిలాండ్ నుంచి. నేను విశాఖ వస్తున్నాను. మన ఫ్రెండ్‌షిప్ కోసం నువ్వు రెండు రోజులు మీ షిప్పులకి దూరంగా ఉండాలి” అన్నాడు**

**“వెల్‌కమ్” అన్నాడు వర్మ.**

**ఫోన్ కట్ అయింది.**

రాహుల్ ఎప్పటికప్పుడు ఫోన్ నెంబర్లు మార్చేస్తుంటాడు అనుకున్నాడు. చదువుకునే రోజుల్లో ఓసారి అన్నాడు ‘షిప్’ లో ‘షి’ ఉంది కదూ అని.

‘షిప్’లో ‘షీ’లే కాదు ‘హీ’లు కూడా ఉంటారు అన్నాడు వర్మ.

అప్పుడు నవ్వాడు.

రాహుల్ నవ్వు అందంగా ఉంటుంది. అతను నవ్వుతున్నప్పుడు అందమైన పలువరసే కాదు కళ్ళు కూడా మెరుస్తుంటాయి.

“సముద్రం పురుషుడా–స్త్రీనా?” అన్నాడు.

“ఏమో కొంతమంది సముద్రుడు అంటారు. ఇంకొందరు సముద్రాన్ని స్త్రీతో పోలుస్తారు. సముద్రపు లోతుని, స్త్రీ హృదయాన్ని తెలుసుకోవడం కష్టం అంటారు. అయినా గంగానది స్త్రీ అయినప్పుడు సముద్రం కూడా స్త్రీనే అయితే బాగుంటుంది. నీళ్లకి లింగభేదం ఉండదు” అన్నాడు వర్మ.

“మానవ సంతతి అంటారు. అలాగని ఆడా–మగా అని తేడా లేదా ! నది నీరు తియ్యగా ఉంటుంది. సముద్రపు నీళ్ళు ఉప్పగా ఉంటాయి. ఆ తేడా ఉంది. నా వరకు సముద్రమంటే మగవాడే.”

“ఇప్పుడెందుకు ఈ వాదన” అన్నాడు వర్మ.

“తెలియదు. నాకు టైటానిక్ గుర్తొచ్చింది. అలాంటి షిప్‌లో ఎప్పటికయినా ట్రావెల్ చేయాలనుంది. నా జీవితంలో ఇంకా ఎన్నో ఫ్యాంటసీలున్నాయి” అన్నాడు

వర్మ ఇప్పుడు షిప్ యార్డ్‌లో ఆఫీసర్.

అతనికి అప్పుడప్పుడు రాహుల్ సంభాషణ గుర్తొస్తుంటుంది.

* * *

రామకృష్ణ బీచ్ ఒడ్డున వసంత, వర్మ కూర్చున్నారు.

ఎదురుగా సముద్రం అనంతంగా.

అంత హోరులోనూ ఇద్దరిలో నిశ్శబ్దం. ఇద్దరూ సముద్రాన్నే చూస్తున్నారు. అలలు అలా ఉవ్వెత్తున లేచి విరుచుకుపడుతున్నాయి. అప్పుడప్పుడు కొన్ని నీటి బిందువులు వారి నుదుటి మీదో, బుగ్గల మీదో చిట్లి మాయం అవుతున్నాయి.

అయినా అలానే చూస్తున్నారు.

సముద్రం ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదు. అలవాటయిన శబ్దమది.

అప్పుడప్పుడూ భయపెడుతుంది.

వర్మ ఇరవై సంవత్సరాలు పూర్తయిన మూడు నెలలకు పెళ్ళి చేసుకున్నాడు.

పెళ్ళికి రాహుల్ వచ్చాడు.

అప్పటికే అతను ఢిల్లీలో చదువుతున్నాడు.

“తొందర పడ్డావు వర్మా” అన్నాడు.

అప్పటికింకా చదువు పూర్తి కాలేదు. పెళ్ళి అనేది చదువుకి, కెరీర్‌కి నష్టం కలిగిస్తుందేమోననే భావనతో అంటున్నాడేమో అనుకున్నాడు వర్మ. పెళ్ళి చేసుకోవటానికి దారి తీసిన విషయాల గురించి చెప్పబోయాడు.

“అవన్నీ వద్దు వర్మా” అన్నాడు.

వర్మ ఆశ్చర్యంగా చూస్తుంటే–

“నీలో రొమాంటిసిజం లేదు. ఇది పెళ్ళి చేసుకునే వయసు కాదు. సౌందర్యాన్ని వెతుక్కోవాల్సిన టెండర్ ఏజ్. పెళ్ళికి కాస్త మెచ్యూరిటీ అవసరం” అన్నాడు.

“అంటే నాకు అర్థం కాలేదు”

“ఒకప్పుడు ఆడపిల్లలు పుడితే చాలు. పెళ్ళి చేసే వారు. 1927లో ఆడపిల్లల పెళ్ళి వయసు పెంచటానికి పోరాటం చేసారు. రెండు సంవత్సరాల తర్వాత శారదా యాక్ట్ వచ్చింది. దాని ప్రకారం ఆడపిల్లలకి పధ్నాలుగు, మగవాళ్ళకి పద్దెనిమిది సంవత్సరాలు నిండాలి. తర్వాత పద్దెనిమిది, ఇరవై ఒకటిగా మారింది.”

“ఇప్పుడు నేను బాల్య వివాహం చేసుకుంటున్నానా! అయినా నువ్వు చట్టాల గురించి కూడా చదువుతున్నావా?”

చిన్నగా నవ్వాడు.

“రీడింగ్ ప్లెజర్ అంటే ఫిక్షన్ మాత్రమే చదవటం కాదు. అయినా ఆడపిల్లల గురించి కలలు కనకుండా, ఎదురు చూడకుండా ఇంత నిస్సారంగా మ్యారేజ్ చేసుకోవటం సామాన్యులు చేసే పని. భావుకులు ఇలా చేయరు.”

“నేను భావుకుడ్ని కాదు రాహుల్” అన్నాడు వర్మ.

“నువ్వు సైలెంట్‌గా ఉంటావు. నీ మనసులో భావాలు బయటకి చెప్పవు. నీలో భావుకత్వం గురించి నాకు తెలుసు. ఇలాంటి వారితో ఓ ప్రమాదం ఉంది”

“ఏంటో అది?”

“అది ఇప్పుడు చెప్పను. అలాంటి ప్రమాదం జరిగిందని నేను అనుకున్నాక మాట్లాడతాను” అన్నాడు.

వర్మకి రాహుల్‌కి ఆ క్షణంలో చాలా చెప్పాలనుంది గాని మౌనంగా ఉండిపోయాడు.

తర్వాత అయిదు సంవత్సరాలకి రాహుల్ ఫోన్ చేసాడు.

అప్పటికి అతను వ్యాపారంలో ఉన్నాడు.

“పెళ్ళి చేసుకుంటావా ఈ సంవత్సరం” అన్నాడు వర్మ.

“ఇంకా మెచ్యూరిటీ రాలేదు” అన్నాడు రాహుల్.

“మెచ్యూరిటీ గురించి నువ్వు మాట్లాడినప్పుడు అది దేహానికి చెందిందనకున్నాను” అన్నాడు వర్మ.

ఇప్పుడు వర్మ పెదవుల మీద చిరునవ్వు వెలిసింది.

మెల్లగా పక్కకు చూసాడు.

వసంత పెదవుల మీద నీటి చుక్క మెరిసింది. ఆమెలో అనంతమైన సౌందర్యం

చీకటి వెలుగుల మధ్య కనిపిస్తోంది.

"రాహుల్ వస్తున్నాడు" అన్నాడు వర్మ.

అతని గురించి ఇప్పటి వరకు వినటమే తప్ప ఎప్పుడూ చూడలేదు. చదువుకుంటున్నప్పటి ఫోటో మాత్రం చూపించాడు వర్మ.

అప్పట్లో అందరి యువకుల్లానే ఉన్నాడు. ఏ మాత్రం ప్రత్యేకత లేదు.

'రాహుల్ ఓ ప్రత్యేకమైన వ్యక్తి' అంటుంటాడు వర్మ.

అతని ప్రత్యేకతల గురించి ఎప్పుడూ వివరంగా చెప్పలేదు. అతనో బిజినెస్‌మాగ్నెట్ అని తప్ప.

"మనింటికి వస్తున్నారా?" అంది.

"తెలియదు. ఇన్‌వైట్ చేస్తాను. రెండు రోజులుంటాడనుకుంటున్నా. అయితే ఏ క్షణమయినా వాడు వెళ్ళిపోవచ్చు" అన్నాడు.

చిన్నగా తలూపింది.

తమ పెళ్ళి జరిగి పదిహేను సంవత్సరాలయింది.

ఇప్పటి వరకూ తనకు తెలిసి వసంతకి ఎలాంటి ప్రమాదం జరిగే పని తను చేయలేదు. ప్రమాదాలన్నీ తెలిసే జరగవు కదా అనుకున్నాడు వర్మ– రాహుల్ మాటలు గుర్తు చేసుకుంటూ !

* * *

బెంజ్‌కారు సిటీ దాటి ప్రయాణం చేస్తోంది.

రాహుల్ డ్రైవ్ చేస్తున్నాడు.

వర్మ విండో నుండి బయటికి చూస్తూ మధ్యలో రాహుల్‌ని చూస్తున్నాడు. అతన్లో పెద్ద మార్పు కనిపించటం లేదు.

ఇది వరకు ఎలా ఉన్నాడో, ఇప్పుడూ అలానే ఉన్నాడు. నిజానికి సంపద తెచ్చిన వైభవంతో మరింత కాంతి పెరిగింది.

"రాహుల్ ఈ సంవత్సరం పెళ్ళి చేసుకుంటున్నావా?" అన్నాడు వర్మ.

అతను మాట్లాడలేదు.

## End of Preview.

## Rest of the book can be read @

http://kinige.com/book/Aa+Chirunavvu+Naa+Swantam

* * *